ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం, జులై 01, 2026

## కేంద్ర మంత్రి అథవాలేతో రాజ్‌కుమార్ ములాఖత్..

# తెలంగాణల ఆర్పీఐ(ఏ)ను గట్టిగ లేపుతం!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 1:** కేంద్ర మంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ అధ్యక్షుడు రాందాస్ అథవాలేను ఆయన ఇంట్ల తెలంగాణ పీఆర్వో టీ. రాజ్‌కుమార్ కలిశిండ్రు.

తెలంగాణల పార్టీని గల్లీగల్లీల ఎట్ల పెంచాలె, బడుగు బలహీన వర్గాలకు ఏం జెయ్యాలె అనే దానిమీద వీళ్లు గట్టిగనే ముచ్చట పెట్టిండ్రు. దళిత, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరినీ ఏకతాటి మీదికి దెచ్చి ఊరూరా పార్టీని మస్తు స్ట్రాంగ్ జేయాలె. వచ్చే ఎలక్షన్లల్ల ఎన్డీఏ కూటమితోటే కలిశి బరిల దిగుతం. కేంద్రం ఇచ్చే పథకాలను జనాలకు చేరేలా లీడర్లు కష్టపడాలని. అథవాలే చెప్పగా... రాజ్ కుమార్ ఏమన్నరంటే..

తెలంగాణల పార్టీని ఇంటింటికి తీస్కపోయేటట్టు మాస్ ప్లాన్ చేస్తున్నం. జల్దీనే జిల్లాలల్ల, నియోజకవర్గాలల్ల మీటింగులు పెట్టి, యూత్‌ను, మహిళలను పార్టీలు కలుపుకొని ముందుకు పోతం అని చెప్పిండు...మొత్తానికి వచ్చే ఎలక్షన్ల నాటికి తెలంగాణల ఆర్పీఐ(ఏ)ను ఒక బలమైన పార్టీగా నిలబెట్టాలని లీడర్లు డిసైడ్ అయ్యిండ్రు.



రచ్చ రచ్చే.. లైవ్‌లో రెబల్ స్టార్ ప్రభాస్‌కు కేటీఆర్ ఫోన్ 2



బండి భగీరథ్ పోక్సో కేసు.. బాధితురాలికి హైకోర్టు నోటీసులు 2




'బాత్రూమ్‌లో నగదు దాచేవాళ్లం'.. రామ మందిర విరాళాల కేసులో నిందితుడి వాంగ్మూలం! 2



మెట్రోలో యువతి చేతిలో 'మగాళ్లను చంపడం ఎలా'బుక్కు.. ప్యాంట్లు తడుపుకున్న మగాళ్లు! 3




# రేపే క్యాబినెట్ భేటీ..

## సీఎం రేవంత్ సరికొత్త ఆట.. డిజిటల్ బాట!

## సచివాలయం వేదికగా.. పేపర్లు లేకుండా ట్యాబుల జమానా.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** "ఏందీ భాయ్.. సచివాలయంలో పేపర్లు ఎగిరే కాలం పోయింది.. ట్యాబుల జమానా మొదలైంది!".. తెలంగాణ సర్కారు దూకుడు పెంచింది. రేపు సచివాలయంలో జరగబోయే క్యాబినెట్ భేటీపై అందరి కళ్లు. సీఎం రేవంత్ రెడ్డి సారు ఈసారి అదిరిపోయే ప్లాన్ వేశారు. ఇకపై మంత్రివర్గ సమావేశం అంటే.. కుప్పలు కుప్పలుగా ఫైళ్లు ఉండవు, కేవలం డిజిటల్ ట్యాబుల టచ్‌లతోనే నిర్ణయాలు సాగుతాయన్నమాట.

### ఏమేం జరగబోతున్నయ్ అంటే..?

హైదరాబాద్ మెట్రో విస్తరణపై సర్కారు సీరియస్. కేంద్రంతో మాట్లాడుకుని, ప్రాజెక్టును ఎలా పట్టాలెక్కించాలో రేపు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.కేంద్రం తీసుకొచ్చిన 'వీబీ జీ-రామ్' స్కీంపై తెలంగాణ సర్కారు గుర్రుగా ఉంది. దీన్ని అట్నే అమలు చేయాలా? లేక మన వాణి వినిపించాలా? అన్నదానిపై మంత్రులు కూర్చొని తేల్చబోతున్నారు.

వానాకాలం పంటలు, ఎరువులు, విత్తనాల సంగతి పక్కాగా చూసుకోవాలని సీఎం ప్లాన్. ప్రత్యామ్నాయ పంటలకు ఇక్కడ పెద్ద పీట వేసే అవకాశం ఉంది.ఏపీ, తెలంగాణ మధ్య చిక్కుముడి పడ్డ ఆ ఉద్యోగుల బదిలీల పరిశీలన కూడా ప్రభుత్వం తేల్చేసేలా ఉంది. ఇక..హైదరాబాద్‌లో కొత్తగా కట్టబోయే 'ఎస్ఐజీ హౌసింగ్' ప్రాజెక్టుకు రూపురేఖలు, స్థలాల ఎంపికపై తుది నిర్ణయం తీసుకోబోతున్నారు. కొత్త సీఎస్ సంజయ్ జాజు రాకతో.. సర్కారులో కొత్త జోష్ మొదలైంది.

ట్యాబులు చేతబట్టి మంత్రులు తీసుకునే నిర్ణయాలు.. రాష్ట్ర దశ, దిశను మారుస్తాయా? లేక పాత చింతకాయ పచ్చడిలానే ఉంటాయా? అన్నది రేపాటి భేటీ తర్వాతే తెలుస్తుంది.ఈ కీలక సమావేశంలో ప్రభుత్వం ఎలాంటి సంచలన నిర్ణయాలు తీసుకుంటుందని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# గాల్లో మాటలు వద్దు.. గల్లా పెట్టె నిండాలె:

## ◆ అధికారులకు సీఎం రేవంత్ కరకు ఆదేశాలు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** "పైసలు ఊరికే రావు భాయ్.. లెక్కలు పక్కాగా ఉండాలె, ఖజానా నిండాలె!" అని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు గట్టిగనే క్లాస్ పీకిండ్రు. బడ్జెట్ అంటే గాల్లో దీపాలు పెట్టడం కాదు, గ్రౌండ్ లెవల్‌లో పైసలు రాబట్టడం అని తేల్చి చెప్పారు. ఆదాయం పెంచే విషయంలో ఎవరైనా అశ్రద్ధ చేస్తే అస్సలు ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

### సమీక్షలో సీఎం చెప్పిన ముచ్చట్లు ఇవే:

హెచ్ఎండీఏ, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ లాంటి పెద్ద పెద్ద శాఖల్లో ఎక్కడ రూపాయి పక్కకు పోయినా ఊరుకోం. పైసా పైసా సర్కారు ఖాతాలో పడాల్సిందే.రోజువారీ ఆదాయం ఎంత వస్తుంది? ఎక్కడ ఆగుతుంది? అని చూసేందుకు ప్రత్యేకంగా ఒక 'చేజింగ్ సెల్' పెడుతున్నారు.



వీళ్లు అధికారుల వెనుక పడి మరీ పని చేస్తారు. ప్రభుత్వ పథకాల్లో దొంగ పాస్‌పోర్టులు, డూప్లికేట్ లబ్ధిదారులకు ఇక చెక్ పడనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడి అసలైన వాళ్లను ఏరి పారేసి, డైరెక్ట్ వాళ్ల అకౌంట్లకే పైసలు వేసే ప్లాన్ చేస్తున్నారు.మొత్తానికి రేవంత్ రెడ్డి సారు లెక్కల విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలు బంద్ చేసి, ఖజానాకు కళ తెచ్చే పనిలో పడ్డారు. మరి అధికారులు ఏ మేరకు పైసలు గుంజుకొస్తారో చూడాలి మరీ!



## కాచిగూడ మనియార్‌పట్టిల రూ.5.35 లక్షలతో సీవరేజ్ పైప్లైన్ పనుల షురూ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** మన అంబర్‌పేట నియోజకవర్గం కాచిగూడ డివిజన్ మనియార్‌పట్టిల రూ. 5లక్షల35వేల ఖర్చుతోటి సీవరేజ్ పైప్‌లైన్ వేసే పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కొబ్బరికాయ కొట్టి స్టార్ట్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుకుంటా... "జనాలకు తిప్పలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడమే తన పని అని పైప్‌లైన్ పనైపోతే ఇక్కడ మొహల్లా గల్లీలల్ల మురుగు నీళ్ల పరేషానీ తప్పుతదని, ఏరియా అంతా సాఫ్‌గా ఉంటది అని చెప్పిండు.ఈ ప్రోగ్రామ్‌ల లీడర్లు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, గల్లీ జనాలు అందరూ కలిసి హడావుడి చేసారు.




## నల్లకుంటల రోడ్ల నిండా గుంతలే..

### సర్కార్‌పై మండిపడ్డ మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 1:** నల్లకుంట ఎస్బీఐ స్ట్రీట్ నంబర్ 8 లోపలి రోడ్డంత గుంతలమయమై జనాలు నరకం చూస్తున్నారని గోల్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోడ్డును వెంటనే బాగు చేయాలంటూ ఆమె జీహెచ్‌సీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు రాసిండ్రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుకుంటా... ఈ గల్లీల రోడ్డంతా గుంతలు పడి ఖరాబైంది. బైకులపై వెళ్లేటోళ్లు, స్కూల్ పిల్లలు ఆ గుంతలల్ల పడి కాళ్లు, చేతులు విరగ్గొట్టుకుంటున్నరు. ఎన్నిసార్లు అధికారులకు మొత్తుకున్నా పట్టించుకుంట లేరు. కొత్త రోడ్డు వేస్తలేరు. ఇప్పటికైనా వర్షాకాలం రాకముందే ఈ గుంతలల్ల రోడ్డు వేయాలి..అని లెటర్ లో తెలిపిన్రు..వర్షాకాలం వస్తే ఈ రోడ్డు మరీ డేంజర్‌గా మారే అవకాశం ఉందని, అధికారులు ఇప్పటికైనా నిద్ర లేచి ఈ సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని కోరిండ్రు.

## డాక్టర్స్ డే నాడు డాక్టర్ మనోజ్ రెడ్డికి సన్మానం..

### కిమ్స్ సన్‌షైన్‌ల గట్టిగ అభినందించిన ఆఫీసర్లు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జనాలకు మస్తు సేవలు అందజేసే యూపీహెచ్‌సీ ఆర్‌హెచ్ఎఫ్‌డబ్ల్యూటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డికి మంచి సన్మానం జరిగింది. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌ల పెట్టిన ముచ్చటైన ప్రోగ్రామ్‌ల ఆయనను ఘనంగా సత్కరించిండ్రు. హైదరాబాద్ జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ కస్తూరి కలిసి మనోజ్ రెడ్డికి ఈ సత్కారాన్ని అందజేసింద్రు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుకుంటా... "డాక్టర్ మనోజ్ రెడ్డి జనాలకు సేవ చేయడంలో నంబర్ వన్‌గా నిలిచిండని, ఆయన నిబద్ధత, నిజాయితీ, అంకితభావం మస్తు




గొప్పవని, .సమాజ సేవల ఆయన ఇట్లనే మరిన్ని సక్సెస్‌లు కొట్టాలె" అని మనస్ఫూర్తిగా దీవించారు. రాత్రి పగలు అనకుండా జనాల ప్రాణాలు కాపాడే ప్రతి ఒక్క డాక్టర్‌కు మన 'ట్రిపుల్ ఆర్ న్యూస్' తరపున డాక్టర్స్ డే శుభాకాంక్షలు..!

## బాగ్‌అంబర్‌పేటల ఘనంగా డాక్టర్స్ డే..

### యశోద కృష్ణ దవాఖాన డాక్టర్లకు కిర్రాక్ సన్మానం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 1:** డాక్టర్స్ డే సందర్భంగా బాగ్ అంబర్‌పేట్ చే నెంబర్ చౌరస్తాల ఉన్న యశోద కృష్ణ దవాఖానల సన్మాన కార్యక్రమం మస్తుగ జరిగింది. జనాలకు రాత్రింబవళ్లు సేవ చేస్తున్న డాక్టర్లను లోకల్ లీడర్లు కల్సి ఘనంగా సత్కరించిండ్రు. దవాఖానకు చెందిన పిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ రాంపల్లి ప్రేమ్ కుమార్, రాంపల్లి కృష్ణవేణితో పాటు డెంటల్ డాక్టర్ రాంపల్లి భరద్వాజలకు అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ సీనియర్ లీడర్లు శాలువాలు కప్పి అభినందించారు. ఈ ప్రోగ్రామ్‌ల బీజేపీ నాయకులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, కెంచె చంద్రశేఖర్ ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్లకు శుభా



కాంక్షలు తెలిపారు.

దేవునితో సమానమైన డాక్టర్లను ఇట్ల సన్మానించడం మస్తు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా లీడర్లు ముచ్చట పెట్టిండ్రు.....




## కేసులు పెట్టించి మమ్ముల్ని ఆపుడు మీ తరం కాదు...

### నాంపల్లి కోర్టు మెట్లెక్కిన అంబర్‌పేట్ బీజేపీ లీడర్లు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా కేసులు బనాయించి బీజేపీ లీడర్లను అడ్డుకుందామని చూస్తే అది ఎవడి తరం కాదు.. అని అంబర్‌పేట్ బీజేపీ నాయకులు గంటాపథంగా తేల్చి చెప్పిండ్రు. గతంలో కేసీఆర్ సర్కార్ ఉన్నప్పుడు అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌ల పెట్టిన అక్రమ కేసు నిమిత్తం.. ఇయ్యాల నాంపల్లిలోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టుకు బీజేపీ లీడర్లు హాజరైండ్రు.కోర్టుకు వచ్చిన వారిలో బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గీతా మూర్తి, మాజీ కార్పొరేటర్ అమృత, రాష్ట్ర నాయకులు రంగంపల్లి రాజు, పి.నాగరాజు చారి, ఎ.యశ్వంత్, ఏడెల్లి బాలు, మల్లికార్జున్, సందీప్ యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్ గట్టిగ మాట్లాడుకుంటా... "మాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టి డిటెన్షన్ చేసినా.. బీజేపీ కార్యకర్తలు జనాల పక్షాన నిలబడి కొట్లాడటంలో ఎప్పుడూ ముందే ఉంటారన్నరు. రాబోయే రోజుల్లో ఇటు కాంగ్రెస్‌కు, అటు బీఆర్ఎస్ పార్టీకి జనాలు ఖచ్చితంగా బుద్ధి చెప్తారు అని నమ్మకం వ్యక్తం చేసిండ్రు.

# ఆటో దొంగతనం కేసు క్లోజ్..

### పది కేసులున్న పాత దొంగను పట్టిన అంబర్‌పేట పోలీసులు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** ఇంటి ముందు పార్క్ చేసిన ఆటోలను మాయం చేసే పాత దొంగను అంబర్‌పేట పోలీసులు పక్కా స్కెచ్ వేసి పట్టుకున్నారు. వాని దగ్గరికెల్లి చోరీ అయిన ఆటోను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్ సారు చెప్పిన లెక్క ఇట్ల ఉంది..గోల్నాక లంకకు చెందిన అలకుంట నవీన్ జూన్ 28న రాత్రి తన ఇంటి ముందు ఆటో (TS04UD1574) పార్క్ చేస్తే తెల్లారేసరికి మాయమైంది. దీంతో నవీన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు బుక్ చేసిన పోలీసులు సీసీ కెమెరాలు, పాత రికార్డులు తిరగేసి జూలై 1న శివానంద హోటల్ దగ్గర అనుమానా స్పదంగా తిరుగుతున్న నిందితుడు కూకట్ పల్లికి చెందిన రాపతి సంతోష్ (32)ను అదుపులోకి తీసుకున్నారు.




వీడు సాదాసీదా ఆటో డ్రైవర్ కాదు, అలవాటుగా బండ్లు దొంగిలించే ముదురు అని తేలింది. వీని మీద ఆల్రెడీ 10 వాహనాల దొంగతనం కేసులు ఉన్నాయి. పోలీసులు వాని నోరు విప్పించి అంబర్‌పేట్ డంపింగ్ యార్డ్ రోడ్డు దగ్గర దాచిన ఆటోను బయటకు తీశారు. దొంగను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి జైలుకు పంపించారు.




## బీఎల్‌ఏలతో దానం నాగేందర్ ముచ్చట..

### ఓటర్ల లిస్టుపై హిమాయత్‌నగర్ల కాంగ్రెస్ మీటింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** ఖైరతాబాద్ నియోజకవర్గం హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలోని 42 ఏజెంట్లతో ఎమ్మెల్యే దానం నాగేందర్, లీడర్ ఎం. రోహిత్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కలిసి ఈరోజు ఒక ముఖ్యమైన సమీక్ష సమావేశం పెట్టిండ్రు.ప్రస్తుతం నడుస్తున్న సర్ మీద బూత్ లెవెల్ ఏజెంట్లకు గట్టిగ అవగాహన కల్పించారు. ఓటర్ల లిస్టు తయారీలో ఏజెంట్ల పాత్ర మస్తు ముఖ్యం అని లీడర్లు ఈ సందర్భంగా చెప్పారు. ఫామ్‌లను ఎట్లా నింపాలో ఏజెంట్లకు క్లియర్‌గా వివరిస్తూ.. ఈ విషయాలను గల్లీల్లో ఉన్న ఓటర్లకు అర్థమయ్యేలా చెప్పాలని ఆర్డర్ వేసిండ్రు.ఈ మీటింగ్‌ల డివిజన్ కాంగ్రెస్ సీనియర్ లీడర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు అందరూ హాజరయ్యారు.

## నరేంద్ర నగర్ గల్లీలల్ల విజయ్ కుమార్ గౌడ్ పర్యటన..

### కొత్త సీసీ రోడ్డు కావాలని మొత్తుకున్న జనాలు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** అంబర్‌పేట్ డివిజన్ నరేంద్ర నగర్ బస్తీల మాజీ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఇయ్యాల లోకల్ జనాలతో కలిసి రౌండ్ అప్ కొట్టిండ్రు. గల్లీలల్ల తిరుగుతూ బస్తీ జనాలు పడుతున్న తిప్పలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా జనాలు కార్పొరేటర్ దగ్గరికి వచ్చి.. "సార్, మన



నరేంద్ర నగర్ల రోడ్డంతా ఖరాబైంది, అర్జంట్‌గా కొత్త సీసీ రోడ్డు వేయించాలి" అని ఆయన దృష్టికి తీస్కపోయిండ్రు. జనాల గోస విన్న విజయ్ కుమార్ గౌడ్ పాజిటివ్‌గా స్పందిస్తూ.. "ఎవ్వరూ పరేషాన్ కావద్దు.. నేనే డైరెక్ట్‌గా సంబంధిత అధికారులతోటి మాట్లాడుతా. వీలైనంత జల్దీనే ఇక్కడ కొత్త సీసీ రోడ్డు పనులు స్టార్ట్ అయ్యేలా చూస్తా" అని బస్తీ జనాలకు భరోసా ఇచ్చిండ్రు.

## స్టాక్ మార్కెట్లో బుల్ జోష్.. భారీ లాభాల్లో ముగిసిన సూచీలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల బుధవారం లాభాలతో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్, రియల్టీ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి నిఫ్టీ 140.10 పాయింట్లు (0.59%) పెరిగి 24,005.85 వద్ద స్థిరపడింది. అదేవిధంగా సెన్సెక్స్ 443.97 పాయింట్లు (0.58%) లాభపడి 76,922.64 వద్ద ముగిసింది. నిఫ్టీ టెక్నికల్ అవుట్‌లుక్‌పై విశ్లేషకులు స్పందిస్తూ.. 24,100--24,200 స్థాయిలు తక్షణ నిరోధక జోన్‌గా ఉన్నాయని తెలిపారు. ఈ స్థాయిని అధిగమిస్తే బుల్ జోరు మరింత పెరిగి 24,400 స్థాయికి చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదే సమయంలో కింది స్థాయిలో 23,900--23,800 జోన్ కీలక మద్దతు ప్రాంతంగా పనిచేస్తుందని వివరించారు. నిఫ్టీ షేర్లలో ఎటర్నల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే ఇండియా టాప్ గెయినర్లుగా నిలిచి సూచీల పెరుగుదలకు దోహదపడ్డాయి.





## నాకు ప్రాణ హాని ఉంది..

### కస్టడీకి ఇవ్వొద్దు: సీఐ నాగరాజు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూలై 1:** "నా ప్రాణాలకు ముప్పు ఉంది.. కేసు ఒప్పుకోవాలంటూ నాపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు" అంటూ గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో సస్పెండ్ అయిన సీఐ నాగరాజు న్యాయమూర్తి ముందే సంచలన విమర్శలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర దుమారం రేపిన ఈ కేసు విచారణలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందుకు వచ్చిన ఆయన, తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ కేసులో తనను అకారణంగా ఇరికించేందుకు కుట్ర జరుగుతోందని, బలవంతంగా నిందితుడిగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని నాగరాజు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేక దర్యాప్తు బృందం జరిపిన విచారణకు తాను పూర్తిగా సహకరించానని, తన దగ్గరున్న సమాచారమంతా ఇప్పటికే అధికారులకు ఇచ్చేశానని చెప్పారు. ఇప్పుడు తన వద్ద అదనంగా చెప్పడానికి ఎలాంటి సమాచారం లేదని, పైగా పోలీస్ కస్టడీకి ఇస్తే తన ప్రాణాలకే ముప్పు పొంచి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. సీఎం సవాలుకు సిద్ధం, స్థలం, అంశం ఖరారు చేయండని ప్రతి సవాల్ విసిరారు. అసెంబ్లీ, ప్రెస్‌క్లబ్, జూబ్లీహిల్స్ ప్యాలెస్, వరంగల్ చౌరస్తా, అశోక్ నగర్.. ఎక్కడైనా ఆధారాలతో చర్చకు సిద్ధమన్నారు. కేసీఆర్ హయాం కంటే రేవంత్ హయాంలోనే అప్పులు ఎక్కువ అయ్యాయని సుమారు రూ. 4 లక్షల కోట్లు ఎక్కువ అప్పు చేశారని ఆరోపించారు.

# రచ్చ రచ్చే.. లైవ్‌లో రెబల్ స్టార్ ప్రభాస్‌కు కేటీఆర్ ఫోన్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అంటే మనకు ఎప్పుడూ రాజకీయ సమీక్షలు, బిజీ షెడ్యూల్స్ మాత్రమే గుర్తొస్తాయి. కానీ, తాజాగా ఆయన ఎవరూ ఊహించని విధంగా సరికొత్త లుక్‌లో మెరిసి అందరినీ ఫిదా చేశారు. 'ది అండర్ 18 వరల్డ్'అనే చిన్నారుల గ్రూప్‌తో కేటీఆర్ సరదాగా ముచ్చటించిన ఓ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో ప్రస్తుతం నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ చిట్‌చాట్‌లో పిల్లలు అడిగిన కొన్ని గూగ్లీ లాంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కేటీఆర్ సరదాగా తల పట్టుకోవడం చూస్తే ఎవరికైనా నవ్వు ఆగదు. అయితే, ఈ షోలోనే అసలైన ట్విస్ట్ ఇస్తూ.. టాక్ షో జరుగుతుండగానే టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్‌కు ఆయన లైవ్‌లోనే ఫోన్ కాల్ చేశారు. కేటీఆర్ స్క్రీన్‌పై ప్రభాస్‌తో మాట్లాడటం చూసి అక్కడ ఉన్న పిల్లలతో పాటు సోషల్ మీడియా ఆడియన్స్ సైతం షాక్‌తో కూడిన ఆనందంలో మునిగిపోయారు.రాజకీయాల్లో




ఎంత గంభీరంగా ఉంటారో, ఇలాంటి వేదికలపై కేటీఆర్ అంతే హుషారుగా ఉంటారని ఈ ప్రోమో నిరూపించింది. షోలో పాల్గొన్న ఒక చిన్నారి ఛాలెంజ్ విసరడమే ఆలస్యం.. కేటీఆర్ ఏమాత్రం తగ్గకుండా స్టేజ్ పైనే ఆమెతో పోటీ పడి మరీ పుష్-అప్స్ తీసి తన ఫిట్‌నెస్‌తో ఆశ్చర్యపరిచారు. సరిగ్గా ఇంటర్వ్యూ రసవత్తరంగా సాగుతున్న సమయంలోనే ఆయన సతీమణి కల్వకుంట్ల శైలిమ నుంచి ఫోన్ రావడం, దాంతో కేటీఆర్ ఒక్కసారిగా కంగారు పడుతూ.. "షోలో ఉన్నాను, తర్వాత చేస్తా" అంటూ స్పీడ్‌గా ఫోన్ కట్ చేయడం ఈ ప్రోమోకే అసలైన హైలైట్‌గా నిలిచింది. ఎంతటి లీడరైనా భార్య ఫోన్ వస్తే ఆ ఆందోళన కామనే కదా అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. లీడర్‌లోని సరికొత్త ఎంటర్‌టైనింగ్ కోణాన్ని చూపించిన ఈ ఫుల్ ఇంటర్వ్యూ వీడియో త్వరలోనే రిలీజ్ కానుండటంతో అటు పొలిటికల్ సర్కిల్స్‌లో, ఇటు పబ్లిక్‌లో ఇప్పుడు దీని గురించే ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

## 'బాత్రూమ్‌లో నగదు దాచేవాళ్లం'..

### రామ మందిర విరాళాల కేసులో నిందితుడి వాంగ్మూలం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టైన ఎనిమిది మంది నిందితుల్లో ఒకరైన అవినాశ్ శుక్లాను పోలీసులు విచారించారు. చోరీ చేసిన నగదును ముందుగా మరుగుదొడ్లలో దాచేవాళ్లమని, తర్వాత అవకాశం చూసుకుని బయటకు తరలించేవాళ్లమని చెప్పినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.




విరాళాల లెక్కింపు ప్రక్రియలో ఆలయ ట్రస్టీ అనిల్ మిశ్రా కీలక పాత్ర పోషించేవారని కూడా అవినాశ్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. దర్యాప్తు ప్రకారం.. విరాళాల లెక్కింపు గది తాళాల్లో ఒకటి రామశంకర్ అలియాస్ టిన్నూ యాదవ్ వద్ద ఉండేది. మరో తాళం బ్యాంకు సిబ్బంది వద్ద ఉండేదని నిందితుడు తెలిపాడు. పలువురు కలిసి పక్కా ప్రణాళికతో చోరీకి పాల్పడేవారని, ఒకరు నగదు తీస్తుండగా మిగిలినవారు అతడికి అడ్డుగా నిలిచేవారని వెల్లడించాడు.ఆలయ ప్రాంగణంలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయో తమకు ముందే తెలుసని, వాటికి కనిపించకుండా కదిలేవాళ్లమని కూడా నిందితుడు చెప్పినట్లు సమాచారం. సీసీటీవీ పర్యవేక్షణ ఉన్నప్పటికీ తమ కదలికలను ఎవరూ నిశితంగా గమనించలేదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. చోరీ చేసిన సొమ్ముతో భూములు, ఇల్లు కొనుగోలు చేసినట్లు కూడా నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు. దీంతో నిందితుల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలపై దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.

## బండి భగీరథ్ పోక్సో కేసు..

### బాధితురాలికి హైకోర్టు నోటీసులు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తనపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, ఎలాంటి తప్పూ చేయలేదని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని భగీరథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని న్యాయ స్థానాన్ని కోరారు. అయితే బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని బాధితురాలికి నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో బండి భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. అనంతరం పరారైన అతణ్ని మే 16న పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు.



## టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర

### - ఎమ్మెల్యేకు రూ.35 కోట్లు ఆఫర్!?: ముగ్గురు అరెస్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు డీఎంకే కుట్రపన్నిందని రాష్ట్ర మంత్రి నిర్మల్ కుమార్ బుధవారం సంచలన ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేను ప్రలోభపెట్టేందుకు డీఎంకే అధినేత స్టాలిన్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. కొన్ని రోజుల క్రితం టీవీకే పార్టీకి చెందిన కొందరు తమ ఎమ్మెల్యేకు రూ.35 కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారని ఆరోపించారు. టీవీకే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెడితే దానికి మద్దతుగా ఓటు వేయాలని ఒత్తిడి తెచ్చారని చెప్పారు.



అయితే ఆ ఆఫర్‌ను తమ ఎమ్మెల్యే తిరస్కరించారని నిర్మల్ కుమార్ చెప్పారు. అన్ని ఆధారాలతో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

తన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి, ముగ్గురు నిందితులను అరెస్టు చేశారని తెలిపారు.



## తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టొద్దు..

### నితిన్ నబీన్‌కు మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** బీజేపీ జాతీయ అధ్య క్షుడు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన అట్టర్ ప్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీజేపీకి తెలం గాణలో అవకాశం లేదని ఆ పార్టీ అవసరం ఇక్కడ లేదన్నారు. మూడు రోజుల పర్యటనలో నితిన్ నబీన్ ఏం చేశారు? రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఆయన ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నించారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్ తెలంగాణ పరిస్థితుల మీద, కుల సమీకరణలు, ఉద్యమం మీద ఆయనకు అవగాహన ఉందా? అని నిలదీశారు. బీజేపీ ముక్త్ భారత్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాకారం అయిందని వేల మంది ప్రాణ త్యాగం వల్ల రాష్ట్రం సాకారం అయిందని చెప్పారు. నిన్నే సీఎం రేవంత్ రైతు భరోసా విడుదల చేశారని తెలంగాణ ప్రజలా గుండెల్లో కాంగ్రెస్ పార్టీ శాశ్వతంగా ఉండి పోతుందన్నారు.

## తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపీనే

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై1:** రాష్ట్రంలో బీజేపీకి ఆమోదం పెరిగిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపీనే అని అన్నారు. కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ, ఆర్ఆర్ ట్యాక్స్‌పై నితిన్ నబీన్ మాట్లాడారన్న ఆయన నితిన్ నబీన్ వాస్తవం మాట్లాడితే రేవంత్‌కు భయం పట్టుకుందని విమర్శించారు. యూరియా పంపిణీని కాంగ్రెస్ సరిగా నిర్వహించలేక పోయిందని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరిగిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు ఎరువుల డీలర్లతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అయోధ్య స్కామ్‌ను మనీస్కామ్ అంటున్నారని, ఎవరో ఒకరు చేసిన తప్పునకు అందరినీ అనడం సరికాదని పేర్కొన్నారు. పోప్ దగ్గర కూడా ఇలాంటి చిన్నచిన్న విషయాలు జరిగాయని గుర్తు చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు...

### రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన కార్యవర్గ ఏర్పాటుకు సంబంధించి తనకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని సొంత కాంగ్రెస్ ప్రభు త్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు.

మునుగోడు నియోజకవర్గం యాదాద్రి జిల్లాలోనే ఉన్నప్పటికీ తనకు సమాచారం ఇవ్వలేదని విమర్శిం చారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం దారుణమన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. రేవంత్‌కు షోఆఫ్స్ ఎక్కువయ్యాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఎమ్మెల్యేనైన తనను సంప్రదించి ఉంటే తన



నియోజకవర్గం నుంచి ఒక సభ్యుడినైనా బోర్డులో చేర్పించుకునేవాడినని, కనీస ఇంగితజ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

## సింధు జలాల నిలిపివేతతో పాక్ ఉక్కిరిబిక్కిరి

### - పాక్ నేతల పిచ్చి ప్రేలాపనలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో ఉక్కిరిబిక్కిరవు తున్న పాకిస్థాన్ తీవ్ర అక్కసు వెల్లగక్కుతోంది. పాకిస్థాన్‌కు కేటాయించిన నీటిని నిలిపివేయడానికి లేదా అడ్డుకోవడానికి చేసే ఏ ప్రయత్నమైనా తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) ఛైర్మన్ భిలావల్ భుట్టో జర్దారీ పిచ్చి ప్రేలాపనలు చేశారు. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న భిలావల్ ఈ వ్యాఖ్యలు చేశారు.సింధు జలాల ఒప్పందం కేవలం నీటి పంపిణీకి సంబంధించిన ఒప్పందం మాత్రమే కాదని, దక్షిణాసియాలో శాంతి, సహకారం, స్థిరత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. నీటిని రాజకీయ ప్రయోజ నాల కోసం లేదా ఒత్తిడి సాధనంగా ఉపయోగించ రాదని అన్నారు. భారత్ సింధు జలాల ఒప్పందాన్ని



నిలిపివేసిన తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

పాకిస్థాన్ ఈ నిర్ణయాన్ని ఏకపక్ష చర్యగా అభివర్ణిస్తూ, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని వాదిస్తోంది. ఒప్పందాన్ని పునరుద్ధరించాలని, పరస్పర చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని పాక్ నాయకులు వేడుకుంటున్నారు.

## 'దొంగలకు శిక్ష పడాలంటే ప్రభుత్వం మారాలి'

### - అయోధ్య విరాళాల చోరీపై కేజ్రీవాల్ ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** అయోధ్య రామజన్మభూమి ఆలయ విరాళాల చోరీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం రేపు తోంది. తాజాగా ఈ విషయంపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్రం, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రామమందిర విరాళాలను దొంగిలించిన వారికి శిక్ష పడాలంటే ప్రభుత్వాన్ని మార్చాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రభుత్వంలో మార్పు తీసుకు రావాల్సిన అవసరం ప్రతి రామభక్తుడిపై ఉందని తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.



## "మాకు పాకిస్థాన్ వద్దు.. భారత్‌ను సహాయం కోరుతాం!" పీవోకే నిరసనకారులు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లో రాజకీయ సంక్షోభం మరోసారి భీకర రూపాన్ని దాల్చింది. నియంత్రణ రేఖ కు సమీపంలో వేలాది మంది ప్రజలు భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టడం ఇస్లామాబాద్‌ను వణికిస్తోంది. "పీఓకే అనేది పాకిస్థాన్‌లో భాగం కాదు.. మాకు పాకిస్థాన్ అవసరం లేదు" అంటూ వేలాది మంది నిరసనకారులు గొంతుకలిపారు. తమకు ఆహార సరఫరాలపై ఆంక్షలు విధిస్తూ ఇస్లామాబాద్ ఇబ్బందులకు గురిచేస్తే, తాము ఇతర దారులు ఎంచుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు భారత్‌తో ముడిపెడుతున్నారు విశ్లేషకులు. భారత్‌తో సత్సంబంధాల వైపు పీఓకే మొగ్గు చూపుతోందని రాజకీయ వర్గాలలో విస్తృతంగా విశ్లేషిస్తున్నారు. తాజాగా రావలకోట్‌లోని ఈద్గా గ్రౌండ్‌లో జరిగిన ఈ భారీ ప్రదర్శన, ఈ ప్రాంతంపై పాకిస్థాన్ నియంత్రణకు ఇప్పటివరకు ఎదురైన అత్యంత బలమైన సవాలుగా నిలిచింది. దశాబ్దాలుగా పాక్ ప్రభుత్వం తమను రాజకీయంగా నిర్లక్ష్యం చేస్తోందని, ఆర్థికంగా దోపిడీకి గురిచేస్తూ పరిపాలనాపరమైన అణచివేతకు పాల్పడుతోందని ఆందోళనకారులు ఆరోపించారు. ఈ ప్రజా ఉద్యమాన్ని బలహీనపరిచేందుకు పాక్ అధికారులు నిత్యావసర సరుకుల రవాణాను నిలిపివేసి ఘోరమైన దిగ్బంధనం (బ్లాకేడ్) విధించారని మండిపడ్డారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## ఎందుకిట్ల చేసినవు తల్లి.. ఇద్దరు చిన్నారుల గొంతు కోసి.. తానూ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** ఏపీ శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం వెదుళ్లవలస గ్రామంలో కూర్మాపు వరలక్ష్మి(28) అనే మహిళ, తన ఇద్దరు కుమార్తెలు భవాని (3 ఏళ్లు), చాందిని (4 నెలలు) ల గొంతు కోసి హత్య చేసింది. అనంతరం తానూ గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. రక్తపు మడుగులో ఇల్లు: మంగళవారం తెల్లవారుజామున ఈ ఘోరం జరిగింది. ఉదయం లేచి చూసేసరికి ఇంట్లో ముగ్గురూ రక్తపు మడుగులో పడి ఉన్నారు. పసిపాపలు ఇప్పటికే అనంత లోకాలకు వెళ్లిపోగా, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వరలక్ష్మిని స్థానికులు శ్రీకాకుళం GGH హాస్పిటల్‌కు గుర్తించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతోంది. వరలక్ష్మి భర్త రమణ తెలంగాణలోని నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. వరలక్ష్మి తన అత్త లక్ష్మితో కలిసి గ్రామంలో ఉంటోంది. వరలక్ష్మికి ఇద్దరూ ఆడపిల్లలే పుట్టారనే నెపంతో అత్త లక్ష్మి ఆమెను నిరంతరం వేధించేదని స్థానికులు, వరలక్ష్మి పుట్టింటి వారు (సోదరులు, సవతి తల్లి) ఆరోపిస్తు న్నారు.



ఇద్దరు పిల్లలు చాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవడానికి సోమవారం వరలక్ష్మి ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులు మంగళవారం రమ్మని చెప్పారు. అంతలోనే, సోమవారం రాత్రి తన పుట్టింటి వారితో ఫోన్‌లో చాలాసేపు మాట్లాడిన వరలక్ష్మి.. మరుసటి రోజు ఉదయానికి ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవడం కాలనీవాసులను దిగ్భ్రాంతికి గురిచేసింది.



## ఇంకా వయసు పిల్ల అనుకుంటున్న అనసూయ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** అనసూయ భరద్వాజ్.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు గురించి తెలియని వారుండరు. అటు బుల్లితెరపై, ఇటు వెండితెరపై సంచలనాలు క్రియేట్ చేసిన పేరిది. బుల్లితెరకు గ్లామర్ అద్దిన అతికొద్ది మందిలో అనసూయ ఒకరిగా పేరు తెచ్చుకుంది.మాటలతో మజా చేస్తూనే అందంతో మాయ చేసి కుర్రకారును బుట్టలో పడేస్తోంది.




## వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ప్రియా ప్రకాష్ సెక్సీ లుక్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** స్టార్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ మకావ్‌లో వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. అక్కడ పొట్టి స్కర్ట్ ధరించి అందాలు ఆరబోస్తూ ఆమె దిగిన గ్లామరస్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ సరికొత్త హాట్ లుక్స్‌తో వింక్ బ్యూటీ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటూ నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

## అమైరా దస్తూర్ అందాలు.. చూస్తే మతి పోవాల్సిందే..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** 2013లో ప్రతీక్ బబ్బర్ హీరోగా నటించిన 'ఇసాక్' మూవీతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది అమైరా దస్తూర్. ఆ తర్వాత తమిళంలో ధనుశ్ హీరోగా తెరకెక్కిన 'అనేగన్' మూవీతో సౌత్ ఇండస్ట్రీలో లక్ పరీక్షించుకుంది. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా అమైరాకు కథానాయికగా సరైన బ్రేక్ లభించలేదు. దీంతో అవకాశాల కోసం మరోసారి హాట్ ఫోటో షూట్స్‌నే నమ్ముకుంది.



## ఏంటి వారణాసి విషయంలో అది నిజంగానే జరుగుతుందా? అనుమానమే..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** రాజమౌళి వారణాసి సినిమా రిలీజ్ 2027 ఏప్రిల్ లో అని చెప్పినా అది వచ్చేవరకు సందేహమే. ఇంకా ఆ సినిమా 80 రోజుల షూటింగ్ మిగిలివుందని, అక్టోబర్ వరకు షూటింగ్ అయిపోతుందని రాజమౌళి ఇటీవల ఓ ఇంటర్నేషనల్ వేదికపై తెలిపారు. త్రిబుల్ తో ఇంటర్నేషనల్ ఫేమ్ తెచ్చుకున్న రాజమౌళి వారణాసి సినిమాని హాలీవుడ్ టార్గెట్ గానే తెరకెక్కిస్తున్నాడు.టైటిల్ రిలీజ్ నుంచే వారణాసి సినిమాని హాలీవుడ్ లో తెగ ప్రమోట్ చేస్తున్నాడు రాజమౌళి. తాజాగా ఈ వారణాసి గురించి మరో అప్డేట్ వినిపిస్తుంది. ప్రపంచమంతా ఈ సినిమాని రిలీజ్ చేయాలని వారణాసిని దాదాపు 200 భాషల్లో రిలీజ్ చేస్తారని ఓ టాక్ వినిపిస్తుంది. గతంలో ఫ్రోజెన్, ది లయన్ కింగ్, ఫ్రోజెన్ 2, అవతార్ ది వే ఆఫ్ వాటర్ సినిమాలు మాత్రమే హైయెస్ట్ 50 భాషల్లోకి రిలీజ్ అయ్యాయి. థియేటర్, ఓటీటీ కలిపి ఈ లెక్క. మరి కొన్ని సూపర్ హిట్ హాలీవుడ్ సినిమాలు 20 నుంచి 40 భాషల్లో రిలీజ్ అయ్యాయి. రాజమౌళి త్రిబుల్ సినిమా థియేటర్, ఓటీటీ కలుపుకొని దాదాపు పది భాషల వరకు డబ్ అయింది. నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో వేరే దేశ భాషల్లో డబ్ అవ్వడం వల్లే ఈ సినిమాకు అంత రీచ్ వచ్చింది. అందుకే వారణాసి సినిమాను కూడా వేరే భాష



ప్రేక్షకులకు దగ్గర చేయాలని, హాలీవుడ్ కి సౌండ్ గట్టిగా వినిపించాలని, తెలుగు, ఇండియన్ సినిమాలకు గట్టి మార్కెట్ ఉన్న అమెరికా, జపాన్, థాయిలాండ్, మలేషియా, సౌత్ ఆఫ్రికా, దుబాయ్, ఇంగ్లాండ్.. లాంటి పలు దేశాల్లో అక్కడి స్థానిక భాషల్లో డబ్బింగ్ చేసి రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారట.

## వైజాగ్‌లో ఓపెన్ అయిన అల్లు అర్జున్ థియేటర్.. సందడి చేసిన స్నేహారెడ్డి..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** అల్లు అర్జున్‌కి సంబంధించిన ఏఏఏ సినిమాస్ ఇప్పటివరకు హైదరాబాద్ లో ఉండగా ఇప్పుడు వైజాగ్ లో కూడా ఓపెన్ అయింది. తాజాగా వైజాగ్‌లో ఏఏఏ సినిమాస్ ఓపెనింగ్ పూజ కార్యక్రమాలు జరగ్గా అల్లు అర్జున్ భార్య స్నేహ రెడ్డితో పాటు, ఎంపీ భరత్, సునీల్ నారంగ్ ఫ్యామిలీ, ఎమ్మెల్యే గొంతు శిరీషతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. త్వరలోనే ఈ థియటర్లో సినిమాలు ప్రదర్శితం కానున్నాయి.



## తమిళ బ్యూటీ ఐశ్వర్య మీనన్.. హాట్ షో.. ఫోటోలు వైరల్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** నటి ఐశ్వర్య మీనన్ తెలుగులో లవ్ ఫెయిల్యూర్ అనే సినిమాలో కనిపించింది. అయితే ఆ సినిమా పెద్దగా ఆకట్టుకోకపోవడంతో ఈ భామకు పెద్దగా గుర్తింపురాలేదు. అయితే తమిళ్‌లో మాత్రం అడపా దడపా సినిమాల్లో అవకాశాలను దక్కించుకుంటుంది. అది అలా ఉంటే ఐశ్వర్య మీనన్ తన అంద చందాలతో సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను పంచుకుంటూ ఫాలోయింగ్‌ను పెంచుకుంటోంది.

## మెట్రోలో యువతి చేతిలో 'మగాళ్లను చంపడం ఎలా'బుక్కు.. ప్యాంట్లు తడుపుకున్న మగాళ్లు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** సోషల్ మీడియాలో ఇప్పుడు ఒక వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఒక అమ్మాయి మెట్రోల కూర్చొని మస్త్ లీనమైపోయి ఒక పుస్తకం చదువుతోంది. అంతవరకు బాగానే ఉంది కానీ.. ఆ పుస్తకం మీద ఉన్న పేరు చూస్తే అక్కడున్నోళ్లకు ప్యాంట్లు తడిసినంత పనైంది. ఎందుకంటే దాని మీద మగాళ్లను చంపడం ఎలా అని రాసి ఉంది.దూరం నుంచి ఎవరో ఈ సీన్ వీడియో తీసి నెట్లో పడేస్తే.. అది కాస్తా ఉల్టా పుల్టా అయిపోయి 19 మిలియన్ల వ్యూస్, 4 లక్షల లైకులతో దూసుకుపోతోంది.ఈ వీడియో చూసి మగాళ్లంతా "అమ్మో.. ఈ పిల్ల పక్కన కూర్చోవాలంటేనే భయమేస్తుంది భయ్" అని కామెడీ చేస్తుంటే, మరికొందరేమో రీసెంట్‌గా వచ్చిన కొన్ని క్రైమ్ కేసులతో ముడిపెట్టి సీరియస్ చర్చలు జరుగుతున్నాయి. అయితే కొందరు తెలివి గల్లోళ్లు ఏమంటున్నారంటే.. "అరేయ్ బాబు, ఉత్తగా కవర్ పేజీ చూసి జడ్జ్ చేయకండి. జనాలు కొనాలంటే ఇట్లాంటి కిరాక్ టైటిళ్లు పెడతారు. ఆ పిల్ల లోపల ఏం చదువుతుందో ఎవరికి తెలుసు అని సపోర్ట్




ఇస్తున్నారు. ఇది ఎక్కడి మెట్రో, ఎప్పటి వీడియో అనేది ఇంకా పక్కా తెల్వలేదు. అసలు మ్యాటర్ ఏందంటే..

నెటిజన్లను ఉలిక్కిపడేలా చేసిన ఆ బుక్ పేరు మగాళ్లను చంపి ఎట్లా ఎస్కేప్ అవ్వాలె). దీన్ని కేటీ బ్రెంట్ అనే రచయిత్రి రాసింది. ఇది నిజంగా మనుషులను చంపే గైడ్ కాదు.. ఇదొక కల్పిత కథ నంట..

## లైకుల కోసం తిక్కలక్క స్టంట్లు.. రైలు డోర్ పట్టుకొని లేడీ మంకీ సర్కస్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** ఇప్పుడున్న సోషల్ మీడియా పిచ్చోళ్లకు 'లైకులు' కనిపిస్తే చాలు.. ఎముకలు విరిగినా పర్లేదు, వ్యూస్ వస్తే చాలు.. ప్రాణాలు పోయినా పర్లేదు అన్నట్టు తయారైంది సాగతీత. తాజాగా ఆమె చేసిన ఇజ్జత్ తక్కువ పని చూసి నెటిజన్లు తలలు పట్టుకుంటున్నారు. కదులుతున్న రైలు గేటు దగ్గర నిలబడి, బయట గాల్లోకి వేలాడుతూ ఒక ఆమె కిర్రాక్ వీడియో దిగింది. ఏమాత్రం పట్టు తప్పినా.. బొమ్మ బోర్ల పడడం పక్కా! కానీ, మన పిల్లలకు మాత్రం ఆ గాల్లో తేలేటప్పుడు వచ్చే గాలికి జుట్టు ఎగురుతుంటే పెద్ద 'హీరోయిన్' ఫీలింగ్ వచ్చేసింది. ఈ వీడియో నెట్‌లో జనాలు ఊరుకుంటారా? "అమ్మో.. నీకు రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇట్లాంటి పిచ్చి పనులు చెయ్యకపోతే ముద్ద దిగదా?" అంటూ తిట్టిపోస్తున్నారు. "ఇలాంటి వాళ్లు వాళ్ల ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా, చూసేటోళ్లకు కూడా బీపీ తెప్పిస్తారు" అని గరం గరం అవుతున్నారు.ఆ రైలు నంబర్ ఏంది? అన్నది ఇంకా బయటపడలేదు గానీ, ఆమె హావభావాలు, వేషధారణ చూస్తుంటే మన ఉత్తరాది (నార్త్ ఇండియా) వైపు పిల్లే అయివుంటుందని నెటిజన్లు గెస్ కొడుతున్నారు."రైల్వే పోలీసు సార్లారా.. ఇట్లాంటి వాళ్లకు గట్టిగా రెండు తగిలించి, లోపల వేస్తేనే ఈ వ్యూస్ రోగం కుదురుతది" అని జనాలు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో 'స్టార్' అవ్వాలనుకుంటే ఏదైనా టాలెంట్ చూపించాలి గానీ, ఇట్లా ట్రైన్ల మీద సర్కస్ చేస్తే.. ఆఖరికి 'ఫోటోకి దండ' పడడం ఖాయం!



## తెలంగాణ ఈత క్రీడాకారిణులకు సన్మానం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** తెలంగాణకు చెందిన ప్రముఖ ఈత క్రీడాకారిణులు శివాని కర్ర , వృత్తి అగర్వాల్ లను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.బ్యాంకాక్‌లో జరగనున్న 12వ ఏషియన్ ఏజ్ గ్రూప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్--2026 కు భారత జట్టు ఎంపికయ్యారు. అహ్మదాబాద్‌లో జరిగిన 79వ సీనియర్ అక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో 400 మీ., 800 మీ., 1500 మీ. ఫ్రీస్టైల్ విభాగంలో వరుసగా ఒక స్వర్ణం, ఒక రాష్ట్రం, ఒక కాంస్య పతకం సాధించారు.800 మీటర్ల ఫ్రీస్టైల్‌ను వృత్తి 9:05.47 నిమిషాల్లో పూర్తి చేసి, 2011 నాటి రిచా మిశ్రా 15 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోని బాలాదేవి, స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఉమేష్, కోచ్ ఆయుష్ యాదవ్ పాల్గొని క్రీడాకారిణులను అభినందించారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396